Deccan Healthcare Limited

StayWoW

**Date: 15 November 2024**

To
**BSE Limited**
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai – 400001

Scrip Code: 542248

Dear Sir/Madam,

**Sub.: Newspaper clipping of the Quarterly Un-Audited Financial Results pursuant to Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015**

Please find enclosed herewith Newspaper Clippings of Unaudited Financial Results for the quarter ended on 30 September 2024 published in The South India Times (English Newspaper) and Sakshyam (Telangana Newspaper) newspaper on 15 November 2024 in pursuant to Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

We are enclosing the relevant paper cuttings of the newspapers for your reference.

Kindly acknowledge the receipt of the same and update in your records.

Thanking You
Your Faithfully
**For Deccan Health Care Limited**

VAISHALI GAGNANI Digitally signed by VAISHALI GAGNANI Date: 2024.11.15 12:42:27 +05'30'

**Vaishali Gagnani**
**Company Secretary &**
**Compliance Officer**

Encl: a/a

# మండుతున్న కూరగాయలు, ఆహార వస్తుధరలు

## గరిష్టస్థాయిలో పెరిగిన టోకు ధరల ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ :** టోకు ధరల సూచీ (డబ్ల్యుపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గతనెలలో గరిష్టస్థాయిలో పెరిగింది. గడచిన నాలుగు నెలలలో ఎన్నడూలేనివిధంగా ఈ టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 2.36 శాతానికి పెరిగింది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా రెండోనెలలో కూడా భారీగా పెరిగింది. కూరగాయల ధరలు, ఆహార వస్తువుల ధరలు భారీగా పెరిగిపోవడంవల్ల ఈ టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠస్థాయికి చేరుకుందని గురువారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు తెలియజేశాయి. ఊహించినదానికంటే చాలా భారీస్థాయిలో ఈ ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని బార్క్‌లేస్ రీజినల్ ఎకనామిస్ట్ శ్రేయా సూధాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ ఏడాది సెప్టెంబరునెలలో టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 1.84 శాతంగా నమోదు కాగా, గత ఏడాది అక్టోబరులో ఇదే ద్రవ్యోల్బణం మైనస్ 0.26 శాతంగా నమోదైంది. దేశంలో ఆహార వస్తువుల ధరలు అక్టోబరునెలలో 13.54 శాతం మేరకు విపరీతంగా పెరిగిపోయాయి. ఇవే ధరలు సెప్టెంబరులో 11.53 శాతంగా మాత్రమే ఉండేవి. ఐతే ప్రధానంగా ద్రవ్యోల్బణంలో కూరగాయల ధరలు 63.04 శాతం మేరకు భారీగా పెరిగిపోవడంవల్ల టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. సెప్టెంబరునెలలో కూరగాయల ద్రవ్యోల్బణం 48.73 శాతంగా మాత్రమే ఉండేది. అక్టోబరునెల ద్రవ్యోల్బణంలో బంగాళదుంపల ధరలు వాటా భారీఎత్తున 78.73 శాతంగా ఉండగా, ఉల్లిపాయల ధరల వాటా 39.25 శాతంగా ఉండటం కూడా ప్రధాన కారణం. ఇంధనం, విద్యుత్ కేటగిరీలో గలనెలలో 5.79 శాతం మేరకు ప్రతిద్రవ్యోల్బణం సంభవించింది. ఈ రెంటి ప్రతిద్రవ్యోల్బణం అంతకుముందు సెప్టెంబరునెలలో 4.05 శాతంగా నమోదైంది. ఇక తయారీరంగ వస్తువులకు సంబంధించిన ద్రవ్యోల్బణం అక్టోబరులో 1.50 శాతంగా ఉండగా, అంతకుముందునెలలో ఇదే ద్రవ్యోల్బణం ఒకశాతంగా మాత్రమే నమోదైంది. ఈ ఏడాది జూన్‌నెలలో టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం క్రిందటినెల అంటే అక్టోబరుకంటే భారీగా 3.43 శాతంగా నమోదైంది. ఆహార వస్తువుల ధరలు, ఆహార ఉత్పత్తుల తయారీ ధరలు విపరీతంగా పెరడంవల్ల అక్టోబరులో ఈ అసాధారణ పరిస్థితి వచ్చింది. అదేవిధంగా తయారీరంగంలో యంత్రాలు, యంత్ర పరికరాల ఉత్పత్తులు, మోటారు వాహనాలు, ట్రైలర్స్, సెమీ ట్రైలర్స్ వంటి ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. కాగా బార్క్‌లేస్ రీజినల్ ఎకనామిస్ట్ శ్రేయా సూధాని ఈ ద్రవ్యోల్బణం పెరుగుదలపై విశ్లేషణ చేస్తూ, ఉల్లిపాయలు వంటి త్వరగా పాడైపోయే ఆహార వస్తువుల ధరలు ప్రత్యేకించి కూరగాయల ధరలు అటు చిల్లరవర్తకంలోనూ, ఇటు టోకు వర్తకంలోనూ కూడా అక్టోబరునెలలో విపరీతంగా పెరిగిపోయాయని, తయారీ ఉత్పత్తుల ధరలు ఓ మోస్తరుగా పెరిగాయని అన్నారు. కూరగాయల ధరలు అక్టోబరునెలలో ఊహించినదానికంటే చాలా ఎక్కువగా పెరిగాయన్నారు. ఐసిఆర్ఎ సీనియర్ ఎకనామిస్ట్ రాహుల్ అగర్వాల్ మాట్లాడుతూ, ఆహారవస్తువుల ధరలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంవల్లనే టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఏడాది సెప్టెంబరు–అక్టోబరు నెలలలో 63 బేసిస్ పాయింట్లు పెరిగిందన్నారు. ఏటేటా ద్రవ్యోల్బణంలో మార్పులను పరిశీలించినట్లయితే ఈ అక్టోబరునెలలో 0.3 శాతం మేరకు టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగిందన్నారు.

కూరగాయల ధరలు భారీగా పెరగడంవల్ల రిటైల్ ద్రవ్యోల్బణం కూడా గతనెలలో పెరిగింది. గడచిన 14 నెలల్లో ఎన్నడూలేనంత గరిష్ఠస్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణం పెరగడం గమనార్హం. 2024 అక్టోబరునెలలో ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరగడానికి కారణం కూరగాయల ద్రవ్యోల్బణంవల్లనేనని, పండ్లు, నూనెలు, ఇతర కొవ్వు పదార్థాల ధరల పెరుగుదలే కారణమని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) తెలియజేసింది.

# వచ్చే ఆరేళ్ళలో ఏటా ఒక ట్రిలియన్ డాలర్లు కావాలి

## కాప్–29 నేపథ్యంలో స్వతంత్ర నివేదిక

**న్యూఢిల్లీ :** వాతావరణ సమస్యలు పరిష్కరించడానికి రాబోయే ఆరు సంవత్సరాలలో ప్రతి ఏడాదీ ఒక ట్రిలియన్ డాలర్లు వంతున పోగుజేసి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇవ్వాలి. అజర్‌బైజాన్‌లోని బాకులో కాప్–29 సదస్సులో చర్చలు జరుగుతున్న తరుణంలో ఒక స్వతంత్ర సంస్థ అధ్యయన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రతి సంవత్సరం ఒక ట్రిలియన్ డాలర్లు వంతున పోగుజెయ్యాల్సి ఉంటుంది. ఇలా చేస్తేనే పారిస్ ఒడంబడిక ప్రకారం ఆనాటి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం అవుతుంది. అత్యున్నతస్థాయీ నిపుణుల బృందం ఈ మేరకు గురువారంనాడు ఒక స్వతంత్ర నివేదికను విడుదల చేసింది. ప్రభుత్వ ప్రైవేటు వర్గాల ద్వారా ఈ నిధులను సేకరించాల్సి ఉంటుందని వాతావరణ ఆర్థిక పెట్టుబడుల అంతర్జాతీయ నిపుణుల బృందం తన నివేదికలో తెలియజేసింది. వాతావరణ మార్పుల సమస్య పరిష్కరించడానికి ధనిక దేశాల ద్వారా తక్షణం ట్రిలియన్ల డాలర్లు సేకరించాల్సిన అవసరం ఉందని జర్మనీ, కెనడా, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి సంపన్నదేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ స్వతంత్ర నివేదిక విడుదలైంది. కాప్–29 సదస్సులో తాజాగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు వాతావరణ సమస్యల పరిష్కారానికి నిధుల సమీకరణపైనే ప్రధానంగా చర్చలు జరగాల్సి ఉంది. ఒకవేళ 2030 నాటికి పైన పేర్కొన్న నిర్ణీత లక్ష్యం మేరకు నిధులను సమీకరించలేకపోతే వాతావరణ సమస్యల ఒత్తిడి అనూహ్యంగా పెరిగిపోతుందని కూడా అధ్యయనం హెచ్చరించింది. ఆ తర్వాత వాతావరణ సమస్యలను పరిష్కరించి పరిస్థితులను సాధారణీకరించే విషయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోతుందని కూడా హెచ్చరించింది. ఇప్పుడే లక్ష్య నిర్దేశానికి ఆచరణ జరగాలని, లేకపోతే అతి తక్కువ సమయంలో ఆదరాబాదరాగా చర్యలు చేపట్టాల్సివస్తుందని హెచ్చరించింది. గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ డైరెక్టర్, వాతావరణ కార్యకర్త హర్జీత్ సింగ్ దీనిపై మాట్లాడుతూ, శిలాజ ఇంధన వనరులను తగ్గించాలని, అందుకు సంబంధించిన ఒప్పందం చేసేందుకు చొరవ చూపించాలన్నారు. ఒకవేళ హెచ్చరికలు పట్టించుకోకుండా వదిలేస్తే, వాతావరణ సమస్యల పరిష్కారం పెను సవాలుగా మారుతుందని, అతి ఖరీదైన విషయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చాలాస్థిరంగా నిలకడగా కొనసాగించాలన్నారు.ఐతే కాప్–29 సదస్సు అధికారికంగా ఈ సమస్య గురించి వ్యాఖ్యానాలు చేయలేదు. వాతావరణ ప్రమాదాలను అరికట్టేందుకు కార్యాచరణ చేపట్టాలంటే 2030 నాటికి 6.3 ట్రిలియన్లు లేదా 6.7 ట్రిలియన్ డాలర్లు అవసరం అవుతాయని నివేదిక వెల్లడించింది. కొత్తగా రూపుదిద్దుకుంటున్న మార్కెట్లవల్ల వాతావరణ సమస్యలు రాకుండా చూడాలంటే చైనాను మినహాయిస్తే, వెలుపల క్లీన్ ఎనర్జీకి 1.6 ట్రిలియన్లు, వాతావరణ సమస్యకు 0.25 ట్రిలియన్లు నష్టాలు, డ్యామేజీల నియంత్రణకు 0.25 ట్రిలియన్లు, స్థిరమైన వ్యవసాయానికి 0.3 ట్రిలియన్లు అవసరం అవుతాయని నివేదిక పేర్కొంది.




# మేఘాలయలో హెచ్ఎన్ఎల్‌సిపై ఐదేళ్ళ నిషేధం


**న్యూఢిల్లీ :** మేఘాలయా కేంద్రంగా పనిచేస్తున్న తిరుగుబాటు సంస్థ హైన్యూట్రెప్ నేషనల్ లిబరేషన్ కౌన్సిల్ (హెచ్ఎన్ఎల్‌సి)పై కేంద్ర ప్రభుత్వం గురువారం నాడు ఐదేళ్ళ పాటు నిషేధం విధించింది. భారత సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిగించే హింసాత్మక ఘటనల్లో భాగస్వామి అయిందుకు ఈ చర్య తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మేఘాలయాలో ఖాసి, జైంతియా జాతుల అధికంగా ఉండే ప్రాంతాలను విడదీయాలనే లక్ష్యంతో హెచ్ఎన్ఎల్‌సి పని చేస్తుందని అందులో పేర్కొన్నారు. అలాగే పౌరులను బెదిరించి నిధులు వసూలు చేస్తుందని కూడా వెల్లడించారు. ఈశాన్య ప్రాంతంలోని వేర్పాటువాద సంస్థలతో సంబంధాలు కొనసాగిస్తుందని, 2019 నవంబర్ నుంచి 2024 జూన్ వరకు మేఘాలయాలో బాంబు పేలుళ్ళ సహా 48 క్రిమినల్ కేసులలో భాగస్వామిగా ఉన్నదని, ఇప్పటి వరకు ఆ సంస్థకు చెందిన 73 మందిని భద్రతా దళాలు అరెస్ట్ చేసినట్లు వివరించింది.హెచ్ఎన్ఎల్‌సితో పాటు, అనుబంధ సంస్థలు, విభాగాలపై కూడా కూడా ఉపా, 1967 కింద ఐదేళ్ళు నిషేధం విధిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేశారు.

# 'లాటరీకింగ్' ఆస్తులపై 'ఇడి దాడులు..షురూ'



**చెన్నై (తమిళనాడు) :** చెన్నైకు చెందిన 'లాటరీ కింగ్ ' శాంటియాగో మార్టిన్ ఆస్తులపై వివిధ రాష్ట్రాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం తాజా దాడులు నిర్వహించింది. 2019–2024 మధ్య కాలంలో రూ.1300 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలుచేసి రాజకీయ పార్టీలకు విరాళంగా ఇచ్చిన ఏకైక అతిపెద్ద డోనర్ గా ఆయన వార్తలలో కెక్కారని, ఈ మనీలాండరిం గ్ కేసు విచారణలో భాగంగా ఇడి తాజా దాడుల ను నిర్వహిస్తున్నదని అధికార వర్గాలు తెలియజేశాయి. గతానికి సంబంధించి శాంటియన్ మార్టిగోపై ఉన్నటువంటి ప్రాథమిక ఎఫ్ఐఆర్‌లు అ న్నింటినీ మూసివేయాలని తమిళనాడు పోలీసులు దిగువ కోర్టును అభ్యర్థించగా కోర్టు పోలీసుల అ భ్యర్థనను అంగీకరించింది. అయితే తాజాగా మ ద్రాస్ హైకోర్ట్ శాంటియాగో మార్టిన్‌పై కేసుల వి చారణకు ఇడిని అనుమతించిన నేపథ్యంలో ఈ దాడులు ప్రారంభమయ్యా యి. శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున్ మరియు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, కోయంబత్తూర్‌లలో, హరాయనాలోని ఫరీదాబాద్, పంజాబ్‌లోని లూధియానా, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలలో ఉన్నటువంటి ఆయన అనుచరులకు సంబంధించి దాదాపు 20 ప్రదేశాలలోని ఆయన వ్యాపార సామ్రాజ్యంపై దాడులు నిర్వహించినట్లు అధికారవర్గాల తెలియజేశాయి. ఇప్పటివరకూ శాంటియాగో మార్టిన్‌కు సంబంధించి ఆగిపోయిన పోలీస్ ఎఫ్ఐఆర్‌ల అభియోగాలు అన్నింటిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శాంటియాగోమార్టిన్ లాటరీ వ్యాపార నెట్‌వర్క్‌కు సం బంధించిన లాటరీ అక్రమ విక్రయాలు, మోసం పై ఇడి తన తాజా దర్యాప్తు మొదలైంది. గురువారం ఉదయం ఇడి అతడికి సంబంధించి చెన్నై సహా పలు ప్రాంతాలలో ఉన్నటువంటి శాంటియా గో మార్టిన్ ఆస్తులపై దాడులు చేపట్టింది. సిక్కిం ప్రభుత్వానికి రూ.900 కోట్ల నష్టం తీసుకువచ్చిన కేసులో గత ఏడాది చేపట్టిన దాడులలో దాదాపు రూ.450 కోట్ల మేరకు ఆస్తులను అటాచ్ చేసింది.

# మోదీజీ.. రాజ్యాంగాన్ని చదివారా?



**నందూర్బర్ :** రాజ్యాంగం 'ఎర్రబుక్'కు ప్రధాని నరేంద్రమోడీ ఖాళీ పుస్తకమని భావిస్తున్నారని, దీన్ని బట్టి చూస్తే ఆయన అసలు రాజ్యాంగాన్నే చదవనట్లుగా కనిపిస్తోందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. గురువారం మహారాష్ట్ర నందూర్బర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. మన రాజ్యాంగం భారత ఆత్మ, జాతిరత్నాలైన బిర్సాముండా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ సిద్ధాంతాలతో కూడుకున్నదని చెప్పారు. రాజ్యాంగ పుస్తకం రంగు ఎర్రగా ఉండడాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందని, అయితే ఎర్రుపా, నీలమా అనేది తాము పట్టించుకోమని చెప్పారు. తాము రాజ్యాంగాన్ని రక్షించడానికి కట్టుబడి ఉన్నామని, దాని కోసం ప్రాణ త్యాగం చేయడానికైనా సిద్ధమేనన్నారు. 'మోదీజీ రాజ్యాంగ పుస్తకం ఖాళీది కాదని, అది దేశ విజ్ఞానం, ఆత్మతో కూడుతున్నది' అని రాహుల్ పేర్కొన్నారు. దానిని ఖాళీ పుస్తకంగా భావిస్తే, మన జాతిరత్నాలను అవమానించినట్లేనన్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో తాము దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన వారిని ప్రతినిధులుగా చేయాలని భావిస్తున్నామన్నారు. కాగా, రాహుల్ ప్రదర్శిస్తున్న రెడ్‌బుక్‌ను బిజెపి నేతలు 'అర్బన్ నక్సలిజం'తో పోస్తున్నారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ ప్రధాని మోడీ, బిజెపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు మన జాతిరత్నాలను అవమానపర్చేలా ఉన్నాయన్నారు. ఆదివాసీలకు బదులుగా వనవాసీ అని పిలుస్తూ గిరిజనులను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని రాహుల్ విమర్శించారు. దేశానికి తొలి యజమానులు ఆదివాసీలేనని, జల్, జంగిల్, జమీన్‌పై తొలి హక్కులు కూడా వారివేనన్నారు. అయితే ఎలాంటి హక్కులు లేకుండా ఆదివాసీలు అడవికే పరిమితం కావాలని బిజెపి భావిస్తోందని మండిపడ్డారు. గిరిజనుల హక్కుల కోసం బిర్సా ముండా పోరాటం చేశారని, ప్రాణాలు కూడా అర్పించారని చెప్పారు. మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) ఎన్నికల మేనిఫెస్టోపై స్పందిస్తూ నెలకు రూ. 3 వేల సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, రూ. 3 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4వేల సహాయం వంటి వాటితో మహిళలు, రైతులు, యవత ఆర్థికంగా బలోపేతమవుతారన్నారు. కులగణనపై కూడా మాట్లాడుతూ దీని వల్ల మహారాష్ట్రలో ఆదివాసీలు, దళితులు, ఇతర వెనుకబడిన తరగతలు వారికి దోహద పడుతుందని చెప్పారు.

# మహారాష్ట్ర ఎన్నికల తరువాత యోగి సిఎం కుర్చీ ?: అఖిలేశ్



**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తర్ ప్రదేశ్ ఉప ఎన్నికల్లో బిజెపికి ఓటమి ఎదుర్కోక తప్పదని ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. వారి ఆలోచనలు నెగెటివ్ (వ్యతిరేకం)గా ఉంటాయని, ఎన్‌డిఎ కూడా ఎన్ అంటే నెగెటివ్‌తో ప్రారంభమవుతుందని ఎద్దేవా చేశారు. ఆలోచనలు, మాటల ద్వారా 'యోగి' అవుతారే తప్ప ధరించే దుస్తుల ద్వారా కాదని పరోక్షంగా ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను విమర్శించారు. ఫూల్‌పూర్ ఉప ఎన్నికల్లో ఎస్‌పి అభ్యర్థి ముస్తాఫా సిద్ధిఖీ తరుపున ఆయన గురువారం ప్రచారం చేశారు. యుపి ప్రభుత్వం పోబోతుందని ప్రజలకు తెలుసునని, మహారాష్ట్ర ఎన్నికలతో సంబంధం లేకుండా ఆదిత్యనాథ్‌ను కుర్చీ నుంచి దింపేస్తారని అఖిలేశ్ వ్యాఖ్యానించారు. ఆదిత్యనాథ్‌కు బిజెపి కేంద్ర నాయకత్వం మధ్య కోపతాపాలు సాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యంగం ప్రమాదంలో ఉన్నాయని, వాటిని రక్షించే ఏకైక మార్గం బిజెపి ప్రభుత్వాన్ని లక్నో, ఢిల్లీ నుంచి తొలగించడమేనని అన్నారు.

## మణిపూర్‌లోని ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో

# మరోసారి 'ఆఫ్‌స్పా' విధింపు

**న్యూఢిల్లీ :** మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద సాయుధ బలగాల (ప్రత్యేక హక్కుల) చట్టం (ఆఫ్‌స్పా)ను తిరిగి విధించింది. హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న జిరిబామ్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆఫ్‌స్పాను అమల్లోకి తీసుకువచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆఫ్‌స్పా విధించిన ప్రాంతాలలో సాయుధ బలగాలకు విస్తృతాధికారాలు దఖలు అవుతాయి. ఎవరిపైనా వెతకేందుకు , అరెస్టు చేసేందుకు, శాంతిభద్రతల పేరుతో కాల్పులకు సైతం దిగేందుకు అధికారం లభిస్తుంది. కొనసాగుతున్న జాతుల సంఘర్షణ నేపథ్యంలో ఆఫ్‌స్పాను విధించినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంఫాల్‌లోని సెక్మాయి, లామ్సాంగ్, ఇంఫాల్ తూర్పు జిల్లాలోని లామ్లా యి, జిరిబామ్ జిల్లాలోని జిరిబామ్, కంగ్‌పోక్పీలోని లీమఖాంగ్, బిష్ణుపూరక్ష్‌లోని మొయిరాంగ్ పోలీస్ స్టేషన్‌లలో ఈ చట్టాన్నిఅమల్లోకి తీసుకువచ్చారు. అక్టోబర్ 1న మణిపూర్ ప్రభుత్వం ఈ ఆరు జిల్లాలు సహా 19 పోలీసు స్టేషన్‌లు మినహా రాష్ట్రమంతా ఆఫ్‌స్పా ను విధించింది.

ఆఫ్‌స్పాను సంపూర్ణంగా ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈశాన్య భారతదే శం, జమ్మూ కశ్మీర్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఈ చట్టానికి వ్యతిరేకంగా మణిపూర్ ఉద్యమకారిణి ఇరోమ్ చాను షర్మిల 2016 ఆగస్టు 9 వరకు 16 ఏళ్ళ పాటు నిరాహార దీక్ష చేశారు.

# శివాజీని నిర్లక్ష్యం చేస్తున్న మహాయుతి, కేంద్రం



**న్యూఢిల్లీ :** మహారాష్ట్రలోని మహాయుతి ప్రభు త్వం, కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఛత్రపతి శివాజి మహరాజ్‌ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఏడేళ్ళ క్రితం ముంబాయి సమీపంలోని అరేబియా సముద్రంలో 696 అడుగుల శివాజి మహారాజ్ విగ్రహానికి ప్రధాని శంకుస్థాపన చేశారని, అక్కడ ఖాళీగానే ఉందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో విమర్శించారు. జూలై 4న మహారాష్ట్రలో ఘోర పరాజయం తరువాత పార్లమెంటు హౌజ్‌లో కూడా శివాజిమహారాజ్ విగ్రహాన్ని ప్రముఖ స్థానం నుంచి తొలగించి బైట పెట్టారని ఆరోపించారు. మహాయుతి ప్రభుత్వం లూటీ చేసేందుకు చివరకు శివాజి విగ్రహాన్ని కూడా విడిచిపెట్టలేదని, సింధుదుర్గ్ లోని రాజ్‌కోట్ కోటో శివాజీ 35 అడుగుల శివాజీ విగ్రహం ప్రధాని ప్రారంభించిన ఏడాదిలోపే కూలిపోయిందన్నారు.

# గోవాలో ఉద్యోగాల కుంభకోణంపై 'సిట్' దర్యాప్తు

## విలేకరుల సమావేశంలో జిపిసిసి చీఫ్ అమిత్ పట్కర్ డిమాండ్

## ఉద్యోగాలు అమ్ముకున్న కేసులో అరెస్ట్ అయినోళ్లంతా బిజెపి కార్యకర్తలేనని ఆరోపణ



**పనాజీ :** గోవా రాష్ట్రంలో అధికార బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుంటోందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకోవడంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గురువారం నాడు ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అమిత్ పట్కర్ మాట్లాడుతూ ఈ అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ఏదో ఒక రకంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో సంబంధాలు ఉన్నాయని తెలిపారు. డబ్బుకు ఉద్యోగాలు అమ్ముకున్న కుంభకోణంపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేసులకు సంబంధించి దాదాపు 18మంది వ్యక్తులు అరెస్ట్ అయ్యారని అమిత్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని కొంతమందిని మభ్యపెట్టి నిందితులు డబ్బు తీసుకున్నారని ఆరోపించారు. ఇటీవలనే కాకుండా గతంలో కూడా ఈ విషయంపై గోవా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) అల్కో కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ వినతిపత్రాలు అందజేసిందని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్‌పై సిట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ సంబంధిత కుంభకోణంపై కేసులు విచారణ చేపట్టేందుకు బాంబే హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం కూడా ఏర్పాటైందని వెల్లడించారు. 'ఈ కుంభకోణం వెలుగుచూసిన తర్వాత బిజెపి ప్రభుత్వం తన 12సంవత్సరాల పదవీ కాలంలోడబ్బు కోసం ఉద్యోగాలు అమ్ముకుంటుందనే విషయం స్పష్టమైంది' అని అమిత్ పట్కర్ ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందితే, కాంగ్రెస్ పార్టీ తన ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని, ప్రతీ ఇంటి ముంగిటికీ ఉద్యమాన్ని తీసుకువెళుతుందని ఆయన హెచ్చరించారు. నిరుద్యోగం విషయంలో గోవా రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ఆయన చెప్పారు. బిజెపి పరిపాలనలో సాంప్రదాయంగా వస్తున్న వ్యాపారాలు నాశనం అయ్యాయని అమిత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశానికి హాజరైన ప్రతిపక్ష నాయకుడు యురి అలేమావో మాట్లాడుతూ గోవా రాష్ట్రంలో ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఏ విధంగా విశ్వసిస్తారని యురి ప్రశ్నించారు. ఒకపక్క ఉద్యోగాలను లక్షల రూపాయలకు అమ్ముకుంటుంటే అధికారపార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత ప్రభుత్వానికి క్లీన్ చిట్ ఇవ్వడంలో బిజీగా ఉన్నదని యురి అలెమావో ఆరోపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తనపై ఆరోపణలను నిరూపించుకోవాలని, వీటన్నింటితో సంబంధాలు కలిగి ఉన్న విషయంలో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోవాలో 2019తర్వాత జరిగిన ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు గోవాలో పొండా పోలీసులు ప్రభుత్వం ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది అమాయక ప్రజలను మాయమాటలతో నమ్మించి మోసం చేసిన కాషాయపార్టీకి చెందిన మహిళా కార్యకర్త శ్రుతి ప్రభుగావోంకర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. డబ్బు ఇస్తే ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామనే కుంభకోణం గోవా రాష్ట్రంలో వెలుగుచూసిన తర్వాత లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలపై ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సవాంత్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి మోసగించబడిన ప్రజలు ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని కోరారు. బుధవారం దీనిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అలోక్‌శర్మ మాట్లాడుతూ మా ఆరోపణ కేవలం ఈ ఒక్క సంఘటనకు సంబంధించింది మాత్రమే కాదని 2019సంవత్సరం తర్వాత నుంచి జరిగిన ఉద్యోగాల నియామక ప్రక్రియకు సంబంధించి తాము మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. సరైన పద్ధతి అంటూ లేకుండా ఉద్యోగాల నియామక ప్రక్రియలో కుంభకోణం చోటుచేసుకుందని, మధ్యప్రదేశ్‌లో జరిగిన 'వ్యాపం' కుంభకోణం తరహాలోనే గోవా ఉద్యోగాల కుంభకోణం కూడా చోటుచేసుకున్నదని ఆరోపించారు. గోవా కుంభకోణంలో అరెస్ట్ అయిన వారు ఎవరైతే ఉన్నారో వారందరూ బిజెపి నాయకులే అన్న విషయం వారి ఫోటోలు చూస్తే చాలు అర్థమవుతుందని అన్నారు. గోవాలో 'వ్యాపం2' కుంభకోణం చోటుచేసుకున్నవిషయాన్ని గమనించిన బిజెపి ఈ విషయాన్ని సర్దిచెప్పే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అలోక్ శర్మ మండిపడ్డారు.

# యెడ్యూరప్ప హయాంలోకొవిడ్ అక్రమాలపై సిట్

**బెంగళూరు :** గత ప్రభుత్వం కొవిడ్ నిర్వ హ ణ లోపాల్ప డిన అక్రమాలపై విచారణ జరిపేందుకుప్రత్యేక దర్యాప్తు బృందం(సి ట్)ను ఏర్పాటు చే యాలని కర్నాటక క్యాబినెట్ నిర్ణయించింది.జస్టిస్ జాన్ మైఖేల్ డి'కన్హా కమిషన్ మధ్యంతరనివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయ, పార్ల మెం టరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ మీడి యాతో మాట్లా డుతూ కన్హా కమిషన్ మధ్యంతరనివేదికను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత మ రింత లోతుగా విచారణ జరిపి, చర్యలు తీసుకు నేందుకు క్యాబినెట్ సిట్‌ను ఏరాృటుకు పచ్చ జెండా ఊపిందన్నారు. ఐజిపి స్థాయి పోలీసు అధి కారి సిట్‌కు నేతృత్వం వహిస్తారని తెలిపారు. సిట్‌కేవలం అక్రమాలపై దర్యాప్తు మాత్రమే చేస్తుం దని, నగదును రికవరీ చేయదని స్పష్టం చేశారు.రికవరీ చేసే పని రెవెనూ శాఖకు సంబంధించినప్రత్యేక ఏజెన్సీ చేపడుతుందన్నారు. కొవిడ్ సమ యంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పాటిల్‌తెలిపారు. దాని జస్టిస్ కన్హా కమి షన్ నేతృ త్వంలోవిచా రణ కమి షన్ సెప్టెం బర్ 1న నివేదికనుకర్నాటక ప్రభుత్వానికి అంద జేసింది. నాటి సిఎం బి.ఎస్.యెడ్యూ రప్ప, మాజీ ఆరోగ్య శాఖమంత్రి బి.రాములను ప్రాసిక్యూట్ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది.

# స్థానిక సంస్థలు సొంత వనరులు సమకూర్చుకోవాలి

## 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగరియా



**న్యూఢిల్లీ :** స్థానిక సంస్థలు తమ సొంత వనరులు సమకూర్చుకునే విషయంపై దృష్టి సారించాలని 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగరియా అన్నారు. అందుకోసం తగిన మార్గాలు అన్వేషించాలన్నారు. తమ అంచనాలకు, డిమాండ్లకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉండే స్థానిక సంస్థలు తమ తమ పౌరుల నుండే వనరులను సొంతంగా సమకూర్చుకోవాలని గురువారంనాడు జరిగిన ఆర్థిక సంఘం ఒకరోజు సమావేశంలో ఆయన సూచన చేశారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని నిర్వహించింది. దేశంలో పంచాయతీలకు వనరులను సమానంగా పంపిణీ చేయాల్సిన బాధ్యత ఆర్థిక సంఘానిదే. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక సంఘాలను,స్థానిక సంస్థలను ఒకచోట చేర్చి వనరుల సేకరణలో వాటి ఆలోచనలను, కార్యాచరణను ఏకీకృతం చేసే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

గ్రామీణ, పట్టణస్థాయిల్లో ఉన్న స్థానిక సంస్థల్లో ఇందుకు సంబంధించిన కేంద్రీకరణే దీనికి ఒక ఏకాభిప్రాయంగా ఉందన్నారు. నిర్ణీత ప్రకారం ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయడం, వాటి సిఫార్సులను ఎప్పటికప్పుడు సజావుగా అమలు చేయడం, ఈ సంఘ వ్యవస్థాగతమైన యంత్రాంగాన్ని బలోపేతం చేయడం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థలకు నిధులు జాప్యం లేకుండా సజావుగా అందేవిధంగా చూడటంలో ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించడంకోసం చర్చలు .జరిపే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉండే ఆదాయ వనరులను పెంచుకునే వ్యూహాలతోపాటు ఇతర కీలక సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఈ సమావేశంలో చర్చించారు. పంచాయతీలకు నిధులు అందజేత, దాని పనితీరు, నిర్వాహకుల పనతీరు, పంచాయతీలకు లభించే పెట్టుబడులు వంటి అనేక విషయాలు చర్చించేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థలు తమ తమ వనరులను స్థానికంగానే పెంచుకునే ప్రయత్నాలు చేయాలని ఈ సమావేశంలో అరవింద్ పనగరియా కోరారు. "సేవా నిబంధనల దృష్ట్యా చూపినప్పుడు స్థానిక సంస్థలు తమ తమ సొంత వనరులను కూడా సేకరించుకునే అతిముఖ్యమై విషయంమీద కూడా దృష్టి పెట్టాలి, పౌరులు పన్నులు చెల్లిస్తున్నప్పుడు వారికి పంచాయతీలు చేసే సేవల గురించి కూడా తెలుస్తాయి'' అని ఆయన అన్నారు.స్థానిక సంస్థల స్థాయిలో పనితీరును కూడా తర్కించాల్సిందే, స్థాని క సంస్థలకు ఏం కావాలో వాటికి తెలుసు, అందువ ల్ల వారి డిమాండ్లకు అనుగుణంగా ఆ విధమైన చైతన్యాన్ని మలుచుకుని వనరుల సేకరణపై దృష్టి సా రించాలి అన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు ప్రజలను కూడా సమీకరించవలసిన అవసరం ఉందన్నారు. "స్థానిక సంస్థలు కొంతమేరకైనా తమ తమ పరిధిల నుండీ ఆదాయాలను సమీకరించాల్సిన అవసరం ఉంది, అందుకోసం స్థానిక సంస్థలు కృషి చేయాలి, జన సమీకరణలో ప్రజలకున్న అంచనాలు, వారి డిమాండ్ల పరిష్కారంలో ఇది ఒక కీలకమైన అంశం'' అన్నారు. ఇదిలా ఉండగా, పంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ, స్థానిక సంస్థలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో వారి ఆలోచనలను, కార్యాచరణను సమీకృతం చేసేందుకే సంబంధిత వ్యక్తులందరినీ ఇక్కడ ఒకచోట చేర్చి సమావేశపరచినట్లు చెప్పారు. 2.5 లక్షల పంచాయతీలకు వాటి ప్రజలకు వనరులను పంపిణీ చేయాల్సిన బాధ్యతలు ఆర్థిక సంఘానికి ఉన్నాయి. అందువల్ల ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక సంఘాలమధ్య ఆలోచనలను, వాటి కా ర్యాచరణలను సమీకృతం చేసేందుకు మేం ప్రయత్నం చేస్తున్నాం, అందువల్ల ఇందుకు సంబంధించిన అందరినీ ఒకే వేదికపైకి ఈ విధంగా తీసుకువచ్చాం'' అని వివేక్ భరద్వాజ్ అన్నారు.

**డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్**

Deccan Healthcare Limited StayWoW

6-3-347/17/5/A1బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ తెలంగాణ-500082
CIN L72200TG1996PLCO24351 • ఇమెయిల్: mailto@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: ww.deccanhealthcare.co.in

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ అన్‌డిటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన (EPS మినహా రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | సంవత్సర ముగింపు | 30.09.2024 | 30.06.2024 | 30.09.2024 | 31.03.2024 |
| | | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 1,882.19 | 1,506.11 | 1,719.51 | 5,974.36 |
| 2 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 70.96 | 48.64 | 72.27 | 221.38 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 70.96 | 48.64 | 72.27 | 221.38 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 52.85 | 36.24 | 54.03 | 149.26 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 52.82 | 36.23 | 51.53 | 149.18 |
| 6 | చెల్లించిన షేర్ క్యాపిటల్ | 2,098.05 | 2,037.62 | 1,704.32 | 2,037.62 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | ----- | ----- | ----- | 7,653.82 |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (త్రైమాసికం / సంవత్సరం / ముగిసిన కాలానికి వార్షికం కాదు) | | | | |
| | ఏ: బేసిక్ | 0.26 | 0.18 | 0.32 | 0.80 |
| | బి: డైల్యూటెడ్ | 0.21 | 0.14 | 0.32 | 0.80 |

గమనిక: (1) పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలతో సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన కన్సాలిడేటెడ్ అన్‌ఆడిటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సంగ్రహం. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ అన్‌ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే **www.bseindia.com** మరియు కంపెనీ వెబ్‌సైట్ అంటే **www.deccanhealthcare.co.in**లో అందుబాటులో ఉంది. (2) నవంబర్ 14, 2024న ముగిసిన ఆడిట్ కమిటీ సమావేశంలో స్వతంత్ర మరియు ఏకీకృత అన్‌ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు సమీక్షించబడ్డాయి మరియు నవంబర్ 14, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడింది.

స్వతంత్ర ప్రాతిపదికన ఆర్థిక ఫలితాల యొక్క ముఖ్య సంఖ్యలు (రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 30.09.2024 | 30.06.2024 | 30.09.2023 | 31.03.2024 |
| | | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన |
| 1 | టర్నోవర్ | 1,882.08 | 1,506.11 | 1,719.45 | 5,972.89 |
| 2 | పన్నుకు ముందు లాభం / నష్టం | 71.84 | 49.29 | 70.99 | 224.29 |
| 3 | పన్ను తర్వాత లాభం / నష్టం | 53.73 | 36.89 | 52.91 | 152.17 |

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.11.2024

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్ కోసం
సం/- మింటో పురుషోత్తం గుప్తా - మేనేజింగ్ డైరెక్టర్ - DIN: 00843784